388) దేవగాంధారి

ప॥ తెలియరాదు నీమాయ తెరమరగు పెక్కు- । వలల జిక్కకనిన్నే కొలువగవలయు ॥

చ॥ చూడగ నీజగత్తుకు సూత్రధారివి నీవు । జోడై నీసూత్రాన నాడుచును సర్వంబునన్నది ।

************************************************************************************************



************************************************************************************************

యేడ జూచినా నీ వుందు వెవ్వరికి గానరావు । వోడక స్వతంత్రమొకర్పై వేతువు ॥

చ॥ మఱపించా దలపించా మర్మజ్ఞుడవు నీవు । గుఱియై నీసంకల్పముకొలదే ఈజీవులెల్లా ।
మఱి నీ వీశ్వరుడవు మాటలకు జిక్కవు । కఱకరి నితరుల గర్తలగా జేతువు ॥

చ॥ అందరిమొర లాలించి అట్టె రక్షింతువు నీవు । కందువ శ్రీవేంకటేశ కానవచ్చె నీమహిమ ।
చెంది వరము లిత్తువు చేతికి సులభుడవు । సందిడి నెవ్వరినైన సరిగా మన్నింతువు ॥